# వడదెబ్బ, అనారోగ్యంతో వృద్ధుడి మృతి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలం కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కుసుమూరి దైవ సహాయం (రాములు98) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కుసుమూరి దైవ సహాయం (రాములు) గార్ల మండల సెయింట్ జాన్స్ సంఘమునకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు సేవలందించారని తెలిపారు..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 03, ఏప్రిల్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# తాండ్ర గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి



- బీజేపీ నేత ధర్మారావు
- సాయి గణేష్ స్ఫూర్తిని రగిలించాలని పిలుపు
- మూడోసారి మోడీ గెలుపు ఖాయం..బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేంద్రం నుండి రూ.1200 కోట్ల నిధులు...బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ
- బిజెపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి స్పందన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం పార్లమెంట్ బరిలో బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సాయి గణేష్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే ధర్మారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో ఖమ్మం నియోజక వర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలతో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మిగతా 2లో..

# ఐక్యంగా ముందుకెళదాం

- నామను గెలిపించుకుందాం..
- బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ నేతలు



**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

తీవ్ర కష్టనష్టాలలో ఉన్న రైతన్నలతో కలిసి బీఆర్ఆర్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వారి న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని రాజ్యసభ సభ్యులు మిగతా 2లో..







# గిరిజన విద్యార్థినీ విద్యార్థులలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం

- శిక్షణా కలక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ మరమట్





**కెరటం న్యూస్ ఏప్రిల్ 2 దుమ్ముగూడెం :** గిరిజ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఏకలవ్య మోడల్ పాఠశాలలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు మాయాంక్ సింగ్, యువరాజ్ మరమట్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి -1 , ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను శిక్షణ కలెక్టర్లు సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించిన వారు ఐటీడీఏ ద్వారా అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు వారికి మిగతా 2లో..

# తాండ్ర గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు సాయి గణేష్ ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపి తాండ్ర వినోద రావు గెలుపు కోసం శ్రమించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా, జనం రద్దీగా ఉండే ప్రదేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించాలని కోరారు. బిజెపి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయోజనాల కోసం ఆ నిధులను వినియోగించుకుంటుందని అన్నారు. అదే ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థిగా బిజెపిని గెలిపిస్తే ఆ నిధులను జిల్లా ప్రజలకు ఉపయోగించవచ్చని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఖమ్మం జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు సుమారు రూ. 1200 కోట్ల వరకు నిధులను కేటాయించిందని, వాటిలో ముఖ్యంగా ఖమ్మం నుండి హైదరాబాద్ విజయవాడ వంటి మహానగరాలకు నేషనల్ హైవే లను ప్రకటించిందన్నారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ ఎప్పుడు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటుందని దానికి నిదర్శనమే వెలుగుమట్ల స్థల బాధితులు తరఫున బిజెపి పోరాడి వారికి స్థలాలు కేటాయించిందని అన్నారు. అదేవిధంగా గొల్లపాడు లో స్థలాలు కోల్పోయిన బాధితులకు కూడా బిజెపి అండగా ఉండి వారికి వేరొక చోట స్థలాలను కేటాయించే వరకు పోరాడిందని అన్నారు. ఇవే కాకుండా సుమారు 25 ఏళ్ల క్రితం ఖమ్మం రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని ఆ తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి దానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 20 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించిందని వాటిని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని తెలిపారు. కరోనా వచ్చిన నాటి నుండి పేదలకు అందే రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, మరో రెండేళ్లపాటు అంటే ఆరేళ్లపాటు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.
బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని , 400 సీట్లు వస్తాయని ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. అయితే ఆ 400 సీట్లలో ఖమ్మం కూడా ఉండాలని దానికి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ 45 రోజులపాటు శ్రమించి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు పనిచేస్తే బిజెపి ఖమ్మం జిల్లా సీట్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా లో పుట్టిన బిడ్డగా ఇక్కడ సమస్యలు పూర్తిగా తనకు తెలుసని తను ఎంపీగా గెలిపిస్తే పెద్ద ఎత్తున నిధులు ఖమ్మం కు తీసుకొని వస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లా బిజెపి నుండి ఒక్క అవకాశం అనే నినాదంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. తను ఎంపీగా గెలిస్తే తను మాత్రమే గెలిచినట్లు కాదని జిల్లాలో ఉన్న ప్రజలంతా ఎంపీగా గెలిచినట్లేనని అన్నారు. ఎన్నికలకు సమయభావం తక్కువగా ఉందని శక్తి కేంద్రాల ఇన్చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి అందిస్తున్న పథకాల గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ గారు,పార్లమెంట్ ప్రభారీ నంబూరి రామలింగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,దొంగల సత్య నారాయణ మరియు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థినీ విద్యార్థులలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి..)

పౌష్టికారమైన ఆహారము అందించడమే కాక వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా సంతోషకరమని, ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి వారి సబ్జెక్టులలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యను బోధించి వారి భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చూడాలని, తల్లిదండ్రుల తర్వాత గురువులే తల్లిదండ్రులని ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మీ పిల్లలను చూసుకున్నట్లే ఈ గిరిజన పిల్లల యొక్క బాగోగులు చూడాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో మంచి మెల కువలు నేర్పించి అంతర్జాతీయ క్రీడలలో పాల్గొనేలా కృషి చేస్తున్నందుకు సంబంధిత పిడి, పిఈటిలను అభినందించారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి వరకు చదివిన తర్వాత మార్కులను బట్టి వారు పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా సహకారం అందించి వారు పై చదువులు చదివే విధంగా శ్రద్ధ తీసుకోవడం శుభపరిణామని, అందుకు విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని బాగా చదివి 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవడమే కాక మీకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు గురుదక్షిణగా మీరు తెచ్చుకున్న మార్కులు వారికి అందించినట్లుగా ఉంటుందని అన్నారు మీ తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి వృద్ధిలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్ సి ఓ వెంకటేశ్వరరాజు, ఏటిడిఓ నరసింహారావు, హెచ్ఎం నాగమణి, ఈఎంఆర్ స్ ప్రిన్సిపాల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ముందుకెళదాం

(మొదటిపేజీ తరువాయి..)

వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.దండుగ అనుకున్న వ్యవసాయాన్ని ఆచరణలో పండుగ చేసి నిరూపించిన గొప్ప పాలనాదక్షులు, నాయకులు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు తాతా మధు,రేగా కాంతారావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,తాటి వెంకటేశ్వర్లు,మెచ్చా నాగేశ్వర రావు తదితరులతో కలిసి ములకలపల్లి మండలం నర్సాపురంలో మంగళవారం జరిగిన ఖమ్మం లోక సభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇప్పటి పాలకులకు నీటి యాజమాన్య పద్ధతులు తెలియక సకాలంలో సాగునీరందిక పంటలు ఎండిపోవడానికి ప్రధాన కారకులయ్యారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలకులు ఆచరణలో అమలు చేయలేకపోతున్నారని నిశితంగా దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన,ప్రజల న్యాయమైన హక్కుల కోసం లోకసభలో నిరంతరం గొంతువిప్పే నామ నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం నుంచి తిరిగి పోటీ చేస్తున్నారని, మనమందరం మరింత ఐకమత్యంతో భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. నామతో పాటు తెలంగాణలోని 10నుంచి 12సీట్లలో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమైందని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీలు వెంకట్ రెడ్డి,నాగమణి, ఎంపీపీలు శ్రీరామమూర్తి,మల్లె నాగమణి, పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, ప్రముఖులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ", "వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్దాం గెలిపిద్దాం టీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపిద్దాం"అనే నినాదాలు హోరెత్తాయి.

## ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఏ ఎస్ ఐ, రవీందర్, కానిస్టేబుల్ మంగీలాల్‌కు సేవ పథకాలు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఎల్.రవీందర్, మరియు కానిస్టేబుల్ లాకావత్ మంగీలాల్ పోలీస్ శాఖకు అందిస్తున్న సేవకు గాను మహబూబాబాద్ ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఐపీఎస్ చేతుల మీదుగా మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఉత్కృష్ట ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవలందించినం దుకు గాను వీరిని ఏ ఎస్ పి చెన్నయ్య, డి.ఎస్.పి తిరుపతిరావు గార్ల బయ్యారం సీఐ భూక్య రవి కుమార్, గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ మరియు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సేవలను గుర్తించి, మాకు పథకాలు రావడానికి కృషిచేసిన అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు...

## అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తింటి వారిపై కేసు నమోదు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఐదు లక్షల అదనపు కట్నం కోసం భార్యను చిత్రహింసలు పెడుతున్న భర్త అత్త మరిదిల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు, గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ తెలిపిన వివరాల్లోకి వెళితే గార్ల మండల ంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన దేవి అనే మహిళ 2014 సంవత్సరం లో ఇల్లందు మండలం ఇల్లందులపాడు కు చెందిన వినయ్‌ని పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నదని, వారికి ఒక పాప సంతానం ఉందని గత కొన్నాళ్ల నుండి భర్త వినయ్ అత్త పుల్లమ్మమరిది మహేష్ ముగ్గురు కలిసి తనని శారీరకంగా మానసికంగా వేధిస్తూ అదనపు కట్నం ఐదు లక్షలు తీసుకురావాలని, తనని మానసికంగా శారీరకంగా చిత్రహింసలు పెడుతున్నారంటు దేవి మంగళవారం వారిపై దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జీనత్ కుమార్ తెలిపారు.


# కరపత్రాలు ప్రతీ గుమ్మాన్ని పలకరించాలి

- **మినీ మ్యానిఫెస్టోతో బీజేపీ కరపత్రం విడుదల కార్యక్రమంలో బీజేపీ నేతలు ధర్మారావు, వినోద్ రావు**




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మంలో కమల వికాసం ధ్యేయంగా రెండు నెలలుగా క్షేత్ర స్థాయిలో క్యాడర్ ను బలోపేతం చేస్తున్న భారతీయ జనతా పార్టీ (బీ జే పీ) ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం సమగ్ర పురోభివృద్ధి కోసం మినీ మ్యానిఫెస్టో తో కూడిన కరపత్రాన్ని మంగళవారం విడుదల చేసింది. సంఘ సేవకుడు, విద్యావంతుడు, వ్యాపారవేత్త, పలు స్వచ్ఛంద సంస్థలకు సేవలందించిన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు రాసిన లేఖ రూపంలో ఉన్న ఈ కరపత్రాన్ని పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో క్లస్టర్ ఇంచార్జ్ మార్తినేని ధర్మారావు విడుదల చేశారు. పార్టీ అభ్యర్థి వినోద్ రావుకి ఒక్క అవకాశం ఇస్తే జరిగే లాభాలు ఇందులో ఉన్నాయని అయన అన్నారు. "ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి గుమ్మం చెంతకు మోడీ సందేశం-సర్వజన సంక్షేమం" అన్న శీర్షికతో ఉన్న కరపత్రాన్ని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఐ ఐ ఎం లకు చెందిన నిపుణుల బృందం జరిపిన ప్రాథమిక అధ్యయనం ఆధారంగా ఒక ప్రణాళిక సహితంగా రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ఖమ్మం దరిచేరకపోవడానికి కారణం ఇక్కడ బీజేపీ ఎంపీ లేకపోవడమేనని ఈ సందర్భంగా ధర్మారావు అన్నారు. రైతులు, యువకులు, బడుగు-బలహీన వర్గాలు, గిరిజనుల శ్రేయస్సు, సంక్షేమం కోసం ఈ ప్రణాళిక రూపొందించినట్లు వినోద్ రావు చెప్పారు. "చైతన్యవంతమైన ఈ గడ్డబిడ్డగా నన్ను బాధించే అంశాల్లో మన యువత భారీగా వలస పోవడం ఒకటి. విద్యావ్యవస్థను ఇండస్ట్రీతో అనుసంధించి ఉపాధి అవకాశాలు మెరుగుచేసేలా ఒక పథకాన్ని రూపొందిస్తున్నాం. ఈ ప్రాంతాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తల హబ్‌గా నేను తీర్చిదిద్దగలను. ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి," అని అయన చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఈ మానిఫెస్టో ను తుచ తప్పక అమలుచేసే ప్రయత్నం చేస్తానని అయన హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తా ఈ కరపత్రాలను ప్రజల చెంతకు చేర్చి క్షేత్రస్థాయిలో చర్చ జరపాలని ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ప్రభారీ నంబూరి రామలింగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, దొంగల సత్య నారాయణ వివిధ మోర్చాల నాయకులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్‌కు గౌడ సంఘం అభినందనలు, శాలువతో సన్మానం



**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నేరెళ్ల శ్రీనివాసరావును తెలంగాణా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుల డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాస్ రావ్ గౌడ్ (ఆర్థో పెడిక్), జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేటి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా కోశాధికారి వద్లకొండ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్సరమేష్ గౌడ్, గోపా ఉపాధ్యాయులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, గౌడసంఘ నాయకులు కృష్ణ గౌడ్, ఉపేందర్ గౌడ్, పామర్తి నాగేశ్వరావు గౌడ్, తోట వెంకటేశ్వర్లు గౌడ్, ఎరకల కోటి గౌడ్, ఆలూరి నరేందర్ గౌడ్ తదితరులు కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు . బార్ అసోసియేషన్ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు .

# బీటెక్ ఫలితాల్లో విజయ కాలేజి ప్రభంజనం

**విజయ ఇంజనీరింగ్ కాలేజికి ర్యాంకుల పంట**






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** తాజాగా విడుదల చేసిన II/I బీటెక్ రిజల్ట్స్ లో విజయ ఇంజనీరింగ్ విద్యార్థులు జెఎన్‌టియుహెచ్ పరిధిలో విజయ దుందుభి మోగించారు. కళాశాల విద్యార్థులు మర్రి దివ్య 92.44శాతం తో కళాశాల టాపర్గా నిలిచారు, రేగడ అశ్విని 87శాతం, లక్ష్మీ ప్రియాంక 85శాతం, పి భూమిక 84.8శాతం, అత్యధిక పర్సంటైల్ సాధించి యూనివర్సిటీ పరిధిలో ర్యాంకుల పంట పండించారు. అంతేకాకుండా ఖమ్మం జిల్లాలోని ఎక్కువ ఉత్తీర్ణత శాతాన్ని సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ శ్రీమతి విజయలక్ష్మి విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, ఎకడమిక్ డీన్ శ్రీనివాసరావు, మరియు వివిధ విభాగాల అధిపతులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించిన తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఖమ్మం ఎంపీ టికెట్ మల్లు నందినికి కేటాయించాలని కోరుతూ అన్నదానం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించే ఖమ్మం పార్లమెంట్ సీటు అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు మల్లు నందిని విక్రమార్కకి అభ్యర్థిగా కేటాయించాలని కొరుతూ కాంగ్రెస్ నాయకులు కోనా సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ అధ్యక్షులు కోనా నరసింహారావు దంపతులు అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ 17వ డివిజన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ 16వ డివిజన్ అధ్యక్షులు మైలవరపు చక్రి మరియు కాంగ్రెస్ నాయకులు కర్లపాటివాసు ,జివిఆర్, పాషా వీనస్ ఖాన్, రసిద్దీన్ బేగం తదితరులు పాల్గొన్నారు

# గండగలపాడు గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలి

- **డంపింగ్ యార్డ్ పినపాక బ్రిడ్జి క్రింద నుండి పూర్తిగా ఎత్తివేయాలి**
- **వైరా కమీషనర్ వేణుకి వినతి**



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** రోడ్డు అక్రమాలు తొలిగించాలి అని, నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు పూర్తి చేయాలి అని, పినపాక బ్రిడ్జి క్రింది నుండి డంపింగ్ యార్డ్ పూర్తిగా ఎత్తివేయాలి అని సిపిఎం గండగలపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైరా మున్సిపాలిటీ కమీషనర్ వేణు కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ సిసి రోడ్లు నిర్మాణం పేరుతో ఉన్న రోడ్డు మీద కంకర రాళ్ళ పోసి నెలలు గడుస్తున్నా పూర్తి చేయడం లేదని అన్నారు, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెంపాటి రామారావు, శాఖ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు,ఇమ్మడి సుధీర్, సంక్రాంతి కృష్ణమూర్తి, పల్లె బోయిన కృష్ణ,పుచ్చకాయల రామయ్య, కిన్నెర మోతీ,చిత్తారు మురళి, ఇమ్మడి రామారావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి- సీపీఐ(ఎం) డిమాండ్



రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి: మండల పరిధి లోని పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్ పంచాయితీ లో మంచినీటి సమస్య ను తక్షణమే పరిష్కరి%శీ%చాలని సీపీఐ(ఎం) రఘునాథ పాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మంచి నీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. కొత్త కాలనీ లో నివాసం వుంటున్నా ప్రజలకు నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే మిషన్ భగీరథ పైపులైన్ లకు నీరు అంది%శీ%చాలన్నారు. కొత్త కాలనీలో నీటి సమస్య వల్ల ప్రజలు అక్కడ నివాసం ఉండలేకపోతున్నారని తక్షణమే ఇంటింటికి పైప్ లైన్లు వేసి నీరుని అందించాలన్నారు. అదేవిధంగా ఇండ్ల నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి కరెంటు మీటర్లు ఇవ్వాలన్నారు. 2009 సంవత్సరంలో ఏర్పడిన కాలనీకి నేటికీ కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే అధికారులు జిల్లా మంత్రి చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. లేనియెడల సమస్య పరిష్కారం కోసం దశల వారిగా ఆందోళన చేపడుతామని అన్నారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి తక్షణమే సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ కే సైదులుజ్ నాగుల్ మీరా, కూచిపూడి నరేష్, మాచర్ల సైదులు, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, ఖాజాబీ, వెంకటనారాయణ, నగేష్, సుభద్ర, కనక లక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



కెరటం న్యూస్, మధిర ప్రతినిధి: సిద్దిరెడ్డి బజార్‌లో రెంటపల్లి కోటయ్య మరణించడం తో వారి భౌతిక కాయాని కి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు కుంచెం కృష్ణారావు తల్లి ఇటీవల మరణించడం వారి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమ ంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు,నాగులంచ రామారావు, వేముల శ్రీనివాసరావు, వేల్పుల శివ, తదితరులు హాజరైనారు.



# ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు: ఎంపీ నామ

- పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి
- ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి
- రైతు సమస్యలపై నామ నేతృత్వంలో కలెక్టర్ గౌతమ్‌కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రజలు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వర రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం



సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గౌతమ్ ను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాగు , సాగునీటి ఎద్దడితో ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని గతంలో ఎన్నడూ లేని దుస్థితి నేడు దాపురించిందని అన్నారు .సమస్యను పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికి అయినా సిద్ధమని నామ స్పష్టం చేశారు సాగునీరందక చేతికి వచ్చిన పంట ఎండిపోయిందని, వరి , మొక్కజొన్నకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రతి ఎకరాకు రూ.25 000 చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు .బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటించి వరి, మొక్కజొన్న తదితర పంటలు బాగా నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సత్వరమే రైతులకు పరిహారం చెల్లించే విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు ఈ సందర్భంగా నామ వెల్లడించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరరావు , మదన్ లాల్, బెల్లం వేణు ,బాణాల వెంకటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి వెంకట రామారావు, జడ్పిటిసి తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెనరమేష్ , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్నాకర్,సర్పంచుల సంఘం నుంచి అధ్యక్షు లు కన్నేబోయిన కుటుంబరావు, మండల నాయకులు నూతలపాటి వెంకటేశ్వర రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం..

నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

కెరటం న్యూస్, ఖమ్మం లీగల్ ప్రతినిధి: ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బార్అసోసియేషన్ హాల్‌లో మంగళవారం జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సర్వాయి పాపన్నగౌడ్ ఫోటోకు పూల దండా వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. మొగల్ సేనలను, మొగల్ సర్కారును గడగడలాడిం చిన వీరుడు సర్వాయి పాపన్న. సర్వాయి పాపన్న కల్లుగీత కుటుంబంలో జన్మించారు.



ఆయన , మొగల్ రాజుల దాడులను చూసి ఆయన చాలా బాధపడి మొగల్‌ను ఎదురు కోవటం కోసం ఒక సేనకు ప్రాణం పోశాడ ని ఆయన అన్నారు. సీనియర్ న్యాయవాది జె ఏ సి నాయకులు బిచ్చాల తిరుమల రావు గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ మొగలుల పన్ను వసూలును, దౌర్జన్యాన్ని సవాలు చేశాడు. సర్వాయి పాపన్న నవాబుల జమీందార్ల పై దాడులు చేసి వారి కోటల్ని కొల్లగొట్టి ఆ డబ్బును గ్రామాల్లో పంచేవాడ న్నారు. చాకలి మంగలి వివిధ కుల వృత్తుల వారిని కలుపుకొని సైన్యం తయారుచేసి గోల్కొండ కోటపై దాడి చేసి కోటను జయిం చిన బహుజన బిడ్డ, చత్రపతి శివాజీకి సమ కాలిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గం కె.ఉపేంద్ర రెడ్డి, కె.వెంక టేశ్వరరావు, శ్రీనివాసరావు, యుగంధర్, కె.గోపి, సీనియర్ న్యాయవాదులు జహీర్ అలీ, మాధిరాజు లక్ష్మీ నారాయణ, పెమ్మసాని పట్టాభి, కొత్త వెంకటేశ్వరరావు, పొట్ల మాధవరావు, షేక్. లతీఫ్, ఏడునూతల శ్రీనివాసరావు, బత్తుల బసవ పున్నయ్య , తౌఫిక్, పొట్లపల్లి విప్లవ్ కుమార్, నారాయ ణ స్వామి, మందా సురేష్, మహిళా న్యాయ వాదులు జాలవతి, పి.పద్మావతి పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు అనసూర్యమ్మకు నివాళులు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: సైదల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు గారి అమ్మమ్మ నాగళ్ళ అనసూర్యమ్మ శతాధిక వృద్ధురాలు 107 సంవత్సరాలు ఈరోజు వృద్ధాప్యం కారణంగా మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ సూరంశెట్టి రాము తదితరులు ఉన్నారు.



# కాలం చెల్లిన బస్సులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం?



**మదిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మదిర డిపోలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆర్. టీ. సి లో ప్రయాణించడానికి సుముకతతో ఉంటారు. కారణం ఆర్. టీ. సి లో ప్రయాణం సురక్షిత కాబట్టి కానీ మాకు ఇవేవి పట్టవు అన్నట్లు మధిర డిపో కి చెందిన బస్సులని చూస్తే తెలుస్తుంది. మధిర నుండి విజయవాడ వెళ్లే బస్సు అంబేద్కర్ సెంటర్ లో ఆగి ప్రయాణికులని ఎక్కించుకునే సమయంలో బస్సు నుండి దట్టమైన పొగలు రావడం చూసి అందరూ భయభ్రాంతులకు గురయ్యారు తీరా ఆ పొగలు బస్సు సైలెన్సర్ గొట్టం గుండా రావడం చూసి ఊపిరి పిల్చుకున్నారు. ఇలాంటి కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులకు మరియు పర్యావరణానికి చాలా హానికరం అని ఇప్పటికైనా బస్సుల ఫిటినెస్ చూసిన తర్వాతనే వాటిని ప్రజా రవాణాకి వాడాలని పలువురు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** నాయుడు పేట యూత్ ఆధ్వర్యంలో 15రోజులుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ క్రికెట్ టోర్నీ మంగళవారం ముగియగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్ మ్యాచ్లో తిరుమలాయపాలెం మండలం కేశవాపురం జట్టు ప్రథమ, ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట జట్టు ద్వితీయ స్థానాల్లో నిలవగా క్రీడాకారులకు ట్రోఫీ, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పోటీల వల్ల చక్కటి స్నేహభావం నెలకొంటుందని, క్రీడా స్ఫూర్తి పెంపొందుతు ందని అన్నారు. మంత్రి పొంగులేటి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకుంటారని అభయమిచ్చారు.



మారెమ్మ అమ్మవారి సన్నిధిలో చిన్నారికి దీవెన రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి అమ్మవారి సన్నిధా నంలో ముత్తగూడెం మాజీ సర్పంచ్ గోనె భుజంగరెడ్డి కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకను నిర్వహించగా...రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి దయాకర్ రెడ్డి ఆ చిన్నారిని ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించా రు. అలాగే నాయుడు పేటలో కాంగ్రెస్ నాయకురాలు రజిని కుమారుడు అనారోగ్యం తో బాధ పడుతుండగా దయాకర్ రెడ్డి



పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి, నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాణోతు భాస్కర్, హరి, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు మురళి, మల్లయ్య, మహేష్, కోటయ్య, బాణోతు బాబూరావు, జగదీష్, మందడపు నాగమణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఎస్‌తో వడదెబ్బ నుండి రక్షించుకుందాం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు గారి ఆధ్వర్యం లో (ఆషాడే) ఆశ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ప్రతిరోజు గృహ సందర్శన చేయాలని, టార్గెట్ కపుల్స్ ను గుర్తించి, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీని నమోదు చేయాలని, నిలువ నీరు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, తద్వారా దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలనిఆరోగ్య అవగాహన కల్పించారు. ఓఆర్ఎస్ ప్రాణ రక్షక ద్రవమని, ఉష్ణోగ్రతలు పెరగడం వలన, వడదెబ్బ తగిలి అవకాశం ఉంది.ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వ్యక్తి, లేదా ఇంట్లో ఉన్న వ్యక్తికి కూడా వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. అకస్మాత్తుగా జ్వరం రావడం. విపరీతమైన తలనొప్పి,అధిక చమట, దాహం, చమట పట్టకపోవడం, కండరాల నొప్పులు, బలహీనత ఇవన్నీ వడదెబ్బ లక్షణాలు. అప్పుడు పరిస్థితి మరి ఇబ్బందిగా ఉంటే దగ్గరలోని ప్రభుత్వ హాస్పటల్ లో చూపించుకోవాలన్నారు.ఈ ఎండాకాలంలో మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు, పుచ్చకాయ తాజా పండ్లను, ఓఆర్ఎస్ ఎక్కువగా తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని %ూూ% ప్యాకెట్లను ఆశా కార్యకర్తలు ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామపంచాయతీలో అందుబాటులో ఉంటాయని, గ్రామాల్లో వచ్చే జ్వరం కేసులను అశ్రద్ధ చేయొద్దని ఒకటి రెండు రోజుల్లో జ్వరం తగ్గకపోతే మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలన్నారు.ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్స్ శరత్ బాబు, భాస్కర్ రావు, సుభాషిని, ప్రదీప్, డీఈఓ కిరణ్ బాబు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన మడోన్నా పాఠశాల విద్యార్థులు







**కెరటం న్యూస్ ఏప్రిల్ 1 దుమ్ముగూడెం :** ఇటీవల విడుదలైన నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం మడోన్నా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల విద్యార్థులు సత్తా చాటారు ఈ వకే పాఠశాలకు చెందిన విద్యార్థిని పి తేజశ్రీ , విద్యార్థులువిఎస్ రిషిత్,ఎం వెంకట సాయి జశ్వంత్ నవోదయ పరీక్ష లో సత్తా చూపి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ఏకంగా ముగ్గురు విద్యార్థులు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులకు ప్రాథమిక విద్య నుండి సక్రమంగా చదవడం, రాయడం బోధనతో పాటు ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలలో విజయం సాధించే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా అనేకమంది తమ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# కాక వర్ధిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియ చెల్లించాలి

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ డిమాండ్



**కెరటం న్యూస్ ఏప్రిల్ 1 దుమ్ముగూడెం.:** మండల పరిధి మంగువాయి బాడువ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని చిన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన కాక వర్ధిత అనారోగ్యంతో మరణించడం బాధాకరమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ అన్నారు ఆ కుటుంబానికి భద్రాచలం ఐటిడిఎ ద్వారా పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించడంతోపాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో సరైన వైద్య ఏర్పాట్లు లేక. విద్యార్థులు మృత్యు వాత పడుతున్నారని విద్యార్థిని విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రత్యేక సదుపాయాలు కల్పించడంలో గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థ దృష్టి సారిస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని అన్నారు.

# ఏడు క్వింటాల ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్న దుమ్ముగూడెం పోలీసులు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 1 దుమ్ముగూడెం :** ప్రజా పంపిణీ బియ్యాన్ని కొందరు వ్యక్తులు కొనుగోలు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా దుమ్ముగూడెం సి ఐ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టుకున్నారు. కాటయి గూడెం గ్రామానికి చెందిన మహ్మద్ అజారుద్దీన్, అనే వ్యక్తి నుండి 3.5 క్వింటాల్ ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకోగా సదరు వ్యక్తి మహాదేవ పురం గ్రామస్తుల దగ్గర ప్రజా పంపిణీ బియ్యాన్ని. కేజీ పది రూపాయలకు కొని ములక పాడు కి చెందిన రామకృష్ణ అలియాస్ బాబి అనే వ్యక్తి సహాయంతో చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన అస్గర్ అనే వ్యక్తికి సరఫరా చేస్తుంటా డని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కట్ట నాగేశ్వరరావు. కట్టా కార్తిక్ అనే ఇద్దరు వ్యక్తులు దుమ్ముగూడెం మండలం భీమాపురం గ్రామస్తుల వద్ద నుండి ప్రజా పంపిణీ బియ్యాన్నిసేకరిస్తుండగా వీరి వద్ద 3.5 క్వింటాల బియ్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు వీరిద్దరు కూడా చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన అస్గర్ అనే వ్యక్తికే సరఫరా చేస్తుంటారనీ వీరిపై 420 ఐపిసి మరియు నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.